


# మన ప్రజావాణి

సమగ్ర తెలుగు దిన పత్రిక




సంపుటి : 01 సంచిక : 127 27-04-2025 పేజీలు : 8 వెల రూ.3/

Circulated at : Hyderabad Rangareddy Nalgonda MahaboobNagar Medak Khammam Karimnagar Warangal Nizamabad Adilabad



## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం : రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ప్రజల మాటే మా పాలనకు బాట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించామని, దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చామని, మహిళలను కోటీశ్వరులను చేయడమే అజెండాగా పెట్టుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 2లో



## శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాహుల్ గాంధీకి ఘనస్వాగతం

**- శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26(మనప్రజావాణి) : శంషాబాద్ ఎయిర్ పోర్టు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో కలిసి రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. 2లో



## భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరం : ఏవీ రంగనాథ్

ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యాన్నివ్వాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ప్రమాదాల నివారణకు విద్యుత్, ఫైర్, ఇండస్ట్రీ ఇలా ఎవరికి వారు కాకుండా.. ఇందుకు ఉద్దేశించిన వ్యవస్థలన్నీ ఒక ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి పని చేయాల్సినవసరం ఉందన్నారు. 2లో

## కర్రెగుట్టపై బాంబుల మోత

**38 మంది మావోయిస్టులు మృతి**

- అడవిని చుట్టుముట్టిన భద్రతా దళాలు
- హెలికాప్టర్ నుంచి బాంబుల వర్షం
- ఇంకా అధికారులు ధ్రువీకరించలేదు
- శాంతి చర్చల వైపు మావోల అడుగులు
- మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ బచావ్ సంస్థ రెడీ
- ముగ్గురు సంధానకర్తల పేర్లు రిలీజ్
- కేంద్రం పిలుపు కోసం ఎదురు చూపు



తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. 2లో



## పాతతరం ముగిసింది.. యువతరం రావాలి : రాహుల్ గాంధీ పిలుపు

పాతతరం రాజకీయం అంతరించిపోయింది. ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి.. యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

## ప్రపంచం తలకిందులైనా.. తరలిరావాలి

- రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం
- మాజీ మంత్రి హరీశ్ రావు



హనుమకొండ, : ప్రపంచం తలకిందులైన ప్రతి ఒక్కరూ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలిరావాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. 2లో



## బోర్డర్‌లో హైటెన్షన్!

**ఎల్‌ఓసీ వద్ద ఉద్రిక్తత**

- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత యుద్ధ వాతావరణం
- రెండు రోజులుగా కాల్పులకు పాల్పడుతున్న పాక్ సైన్యం
- దీటుగా బదులిస్తున్న భారత సైన్యం
- బంకర్లను సిద్ధం చేసుకుంటున్న పూంచ్ జిల్లా సలోత్రి గ్రామస్తులు
- ప్రధాని మోదీ అందించిన బంకర్లు సురక్షితమంటున్న గ్రామస్తులు

పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంబడి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్తాన్ సైనిక పోస్టులకు అత్యంత సమీపంలో ఉన్న సలోత్రి గ్రామంలో ప్రజలు అప్రమత్తమయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనతో వారు తమ భూగర్భ బంకర్లను శుభ్రం చేసుకుని, నిల్వలు సిద్ధం చేసుకుంటున్నారు. 2లో



## రాహుల్ జీ.. ఈ ప్రాంతాలను సందర్శించండి : కేటీఆర్

హైదరాబాద్: హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్ సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు.

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక
LOCAL NEWS
ఆదివారం 27 ఏప్రిల్ 2025

## శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాహుల్ గాంధీకి ఘనస్వాగతం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26(మనప్రజావాణి) :

శంషాబాద్ ఎయిర్ పోర్టు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో కలిసి రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. రాజేంద్రప్రసాద్ నియోజకవర్గంలో శంషాబాద్ విమానాశ్రయంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శంషాబాద్ విమానాశ్రయం కు చేరుకుని రాహుల్ గాంధీ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క శంషాబాద్ నుంచి నేరుగా హైదరాబాదులోని హెచ్ ఐ సి సి కి భారీ బందోబస్తు తో బయలుదేరారు.

## పాతతరం ముగిసింది.. యువతరం రావాలి : రాహుల్ గాంధీ పిలుపు

పాతతరం రాజకీయం అంతరించిపోయింది.ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి.. యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఇవాళ హైదరాబాద్ లోని నోవాటెల్ లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న రాహుల్ గాంధీ దేశ రాజకీయాలు, ప్రజాస్వామ్యం, దేశం, ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీకున్న ప్రేమ, ప్రజలకు ఏం చేయాలని పార్టీ అనుకుంటుందో వివరించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రాజకీయాల్లో చాలా మార్పులొచ్చాయి. గడిచిన పదేళ్లలో దేశంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు.. ప్రభుత్వ పాలసీలపై లోతుగా చర్చించాల్సి ఉందన్నారు. చట్టసభల్లో విపక్షాలకు మాట్లాడే అవకాశం కూడా రావడం లేదన్నారు. విపక్షాలు తమ గొంతు వినిపించేందుకు కొత్త వేదికలు వెతుక్కోవాల్సి వస్తుందన్నారు రాహుల్ గాంధీ. పాతతరం రాజకీయం అంతరించి పోయింది. ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి. రాజకీయాల్లోకి కొత్త తరం(యువత ) రావాల్సిన అవసరం ఉందన్నారు రాహుల్ గాంధీ.

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర మొదట్లో నాతో కొద్ది మంది మాత్రమే ఉన్నారు.. రోజులు గడుస్తున్న కొద్దీ నాతో వేలాది మంది నడిచారన్నారు. ప్రజలతో కమ్యూనికేట్ అయ్యేందుకు ప్రయత్నించాను సక్సెస్ అయ్యాను అన్నారు. మేం దేశ ప్రజలకు ప్రేమను పంచేందుకు పాదయాత్రను మొదలు పెట్టాం.. "విద్వేశాల బజారులో ప్రేమ దుకాణం తెరిచామన్నారు" రాహుల్ గాంధీ. దేశంలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు.. ఇప్పుడు సమస్యల పరిష్కారానికి ప్రజలే మార్గం చూపిస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయాలు కూడా ప్రజల ఇష్టానుసారంగానే ఉండాలన్నారు.

## ప్రపంచం తలకిందులైనా ప్రతి ఒక్కరూ సభకు రావాలి : ఎల్కతుర్తిలో హరీశ్ రావు

హనుమకొండ, : ప్రపంచం తలకిందులైన ప్రతి ఒక్కరూ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలిరావాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రతిన భూనెందుకు పార్టీ రజతోత్సవ సభకు తరలిరావాలని ఆయన కోరారు. శనివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు జరిపిన ఘనత బీఆర్ఎస్ కు ఉందన్నారు.

అతిపెద్ద సభలకు వరంగల్ వేదిక

అతిపెద్ద సభలకు వరంగల్ వేదిక అయ్యిందని, అందుకే కేసీఆర్ ఇక్కడే రజతోత్సవం నిర్వహించాలని నిర్ణయించారని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ ప్రసంగం వినడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఇక్కడకు వస్తున్నారన్నారు. ఆత్మహత్యల తెలంగాణను అన్నపూర్ణగా మార్చండి కేసీఆర్ అన్నారు. ఏడాదిన్నర కాలంలో పాలు, నీళ్ల తేడా తెలిసిందని, కొత్త పథకాలు లేవు, ఉన్న పథకాలు బంద్ అయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ శృతి లేని గతి లేని ప్రభుత్వమయిందన్నారు. వరంగల్ ప్రజలు ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారని, స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## రాహుల్ జీ.. ఈ ప్రాంతాలను సందర్శించండి : కేటీఆర్



హైదరాబాద్: హైదరాబాద్ హెచ్ఎస్ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్ సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. లగచర్ల గ్రామం, సుంకిశాల, ఏదైనా హైడ్రా కూల్చివేత ప్రదేశం, మూసీ కూల్చివేతల ప్రాంతం, హెచ్సీయూ కంచ గచ్చిబౌలిని సందర్శించాలని 'ఎక్స్' వేదికగా సూచించారు.

కలుషితాహారం కారణంగా మరణించిన గురుకుల విద్యార్థుల కుటుంబాలను, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కలవాలన్నారు. కూలిపోయిన ఎస్ఎల్బీసీ టన్నెల్, ఫోర్త్ సిటీ, మొదటి ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన అశోక్ నగర్ ను సందర్శించాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన వినాశనం గురించి వినడానికి మీకు 'అద్భుతమైన' సమయం లభిస్తుందని ఆశిస్తున్నాను అంటూ వ్యంగ్యాస్త్రాలు

# ప్రజల మాటే మా పాలనకు బాట : సీఎం రేవంత్

హైదరాబాద్ : ప్రజల మాటే మా పాలనకు బాట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించామని, దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చామని, మహిళలను కోటీశ్వరులను చేయడమే అజెండాగా పెట్టుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని హెచ్?ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్?లో సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రజలు తమ ప్రభుత్వంపై చాలా ఆశలు పెట్టుకున్నారని, సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళుతుందని సీఎం చెప్పారు.

దేశంలో అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రైతులకు సుమారు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ గుర్తుచేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు.

నిరుద్యోగులకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సీఎం రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్?లో ప్రస్తావించారు. దక్షిణ కొరియా, దావోస్?లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించామని, రాజీవ్ యువ వికాసం కార్యక్రమంతో యువతకు ఉపాధి కల్పించబోతున్నామని సీఎం రేవంత్ వివరించారు. పారిశ్రామికవేత్తలతో పోటీ పడేలా తెలంగాణ మహిళలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని, దేశానికే రోల్ మోడల్?గా నిలిచే కులగణన చేపట్టామని సీఎం తెలిపారు.

**భారత్ సమ్మిట్?లో సీఎం రేవంత్ స్పీచ్ హైలైట్స్:**

**పదేండ్లలో తెలంగాణ ప్రజల కల నెరవేరలేదు**

**ప్రజల ఇష్టం ప్రకారం మా ప్రభుత్వం నడుస్తోంది**

**రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం**

**ఇది ఇండియాలో అతిపెద్ద రుణమాఫీ**

**రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం**

**సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం**

**పంటలకు గిట్టుబాటు ధర ఇస్తున్నాం**

**సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తున్నాం**

**పదేండ్లల్లో నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది**

**మేము వచ్చాక ఏడాదిలోనే 57 వేల ఉద్యోగాలిచ్చాం**

**ఇటీవల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాలు సాధించాం**

**సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను బలోపేతం చేస్తున్నాం**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నాం**

**మొదటి ఏడాదిలో రూ.22 వేల కోట్ల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాంఫ్రీ బస్సు స్కీంకు రూ.500 వేల కోట్లు ఖర్చు చేశాంరాజీవ్ ఆరోగ్య శ్రీ మా పథకాల్లో మరో అద్భుతమైన పథకం**

**పేదలకు కార్పొరేట్ వైద్యం కోసం రూ.10 లక్షలు ఇస్తున్నాంఅంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాంరాష్ట్రంలో ప్రతి ఒక్కరి సమస్య వింటున్నాం**

**దీని కోసం ప్రజావాణిని నిర్వహిస్తున్నాం**

**మేము ఇటీవలే ఎస్సీ వర్గీకరణ చేశాం**

**థర్డ్ జెండర్?ను పోలీస్ శాఖలో రిక్రూట్ చేసుకున్నాంతలసరి ఆదాయంలో మేము టాప్?లో ఉన్నాం**

## భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరం : ఏవీ రంగనాథ్

ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యాన్నివ్వాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ప్రమాదాల నివారణకు విద్యుత్, ఫైర్, ఇండస్ట్రీ ఇలా ఎవరికి వారు కాకుండా.. ఇందుకు ఉద్దేశించిన వ్యవస్థలన్నీ ఒక ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి పని చేయాల్సినవసరం ఉందన్నారు.

ఎలక్ట్రికల్ సేఫ్టీ ఇన్ బిల్డింగ్స్అనే అంశంపై ఈరోజు (శనివారం) హైడ్రా కార్యలయంలో జరిగిన సదస్సులో ఏవీ రంగనాథ్ మాట్లాడారు. విద్యుత్ వినియోగంలో ఉన్న లోపాలవల్లే ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతున్న వేళ.. తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు.. అందరిలో అవగాహన పెంచడం అవసరం ఉందన్నారు.భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారో లేదో పరిశీలించడానికి సంబంధిత విభాగాలకు చెందిన నిపుణుల బృందంతో ఒక నోడల్ ఏజెన్సీని రూపొందించాలని అభిప్రాయపడ్డారు.

విద్యుత్ వైరింగ్, ఎర్తింగ్, నాణ్యమైన ఎలక్ట్రిక్ పరికరాలను వినియోగిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేయాల్సినవసరం ఉంది. పరిశ్రమలే కాకుండా అపార్టుమెంట్లు, కార్యాలయాలు, నివాసాలలో కూడా భద్రతా ప్రమాణాలు పాటించేలా ఈ నోడల్ ఏజెన్సీ చూడాలన్నారు.

దుర్ఘటన జరిగిన తర్వాత పోస్టుమార్టం చేసేలా కాకుండా.. అందుకు ఆస్కారం లేని విధంగా చర్యలు తీసుకోవాలని.. అందుకే ఈ సదస్సు పెట్టామన్నారు. హైడ్రాకు చెందిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు విభాగం ఈ సమన్వయాన్ని తీసుకు రావాలని సూచించారు.

డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాల్, బాయిలర్స్ డిపార్టుమెంట్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ భీమారావు, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ చంద్రశేఖర్, సినర్జీ కన్సల్టెంట్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ కన్సల్టెంట్ కృష్ణ రమేష్ తదితరులు మాట్లాడుతూ.. పరిశ్రమలు, భారీ కట్టడాలు, నివాస సముదాయాల భద్రత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించారు.హైడ్రా ఫైర్ విభాగం అదనపుసంచాలకులు పాపయ్య, ఎస్పీ సుదర్శన్, డిప్యూటీ కలెక్టర్ సుధ, ఆర్ ఎఫ్‌వో జయప్రకాశ్, డీఎఫ్‌వోలు యజ్ఞనారాయణ, గౌతం, ఎస్ ఎఫ్‌వోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కర్రెగుట్టలో భారీ ఎన్‌కౌంటర్.. 38 మంది మావోయిస్టులు మృతి..!

ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 26 : తెలంగాణ : ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది.

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని సమాచారం. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు.

# బోర్డర్‌లో ఉద్రిక్తత :మీడియాకు కేంద్రం సూచనలు

న్యూ ఢిల్లీ : భారత పాకిస్థాన్ మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగుతోంది.భారత్ సైన్యం అందుకు తగ్గట్టుగానే దీటుగా బదులిస్తోంది. ఈ క్రమంలో దేశంలో మీడియాకు, సోషల్ మీడియా యూజర్లకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది.

సరిహద్దుల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నందున మీడియా కవరేజ్ విషయంలో మోదీ ప్రభుత్వం పలు సూచనలు చేసింది. అదే టైంలో సోషల్ మిడియా యూజర్లు, ఇన్ఫ్లుయెన్సర్లకు కూడా ఇవి వర్తిస్తాయని తెలిపింది. పాకిస్థాన్ కవ్వింపు చర్యలు దిగుతున్న వేళ రక్షణపరంగా ప్రభుత్వం కీలకమైన చర్యలు తీసుకుంటుంది. వాటిని కవరేజ్ విషయంలో అత్యుత్సాహం చూపించొద్దని హితవు పలికింది.

రక్షణ చర్యలను లైవ్ కవరేజ్ చేయొద్దని తెలిపింది.మీడియాకు పలు సూచనలు చేస్తూ కేంద్ర సమాచార ప్రసార శాఖ ఓ ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది.

. ""జాతీయ భద్రత దృష్ట్యా, అన్ని మీడియా ప్లాట్ఫామ్లు, వార్తా సంస్థలు, సోషల్ మీడియా వినియోగదారులు రక్షణ కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారం చేయకూడదు.' అని పేర్కొంది. ఇలా చేయడం వల్ల దేశానికి సంబంధించిన కీలకమైన వ్యూహాత్మక నిర్ణయాలు శత్రువులు పసిగట్టే ప్రమాదం ఉంది.

ఇక్కడ అధికారులకు, ప్రభుత్వానికి చిక్కులు వచ్చే ఆస్కారం ఉంది. అందుకే అలాంటి ప్రయత్నం చేయొద్దని కేంద్రం సూచించింది.జాతీయ భద్రత దృష్ట్యా రక్షణ కార్యకలాపాలు, భద్రతా దళాల చర్యలను ప్రత్యక్ష ప్రసారం చేయకుండా ఉండాలని మీడియా ఛానెళ్లకు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేసింది.

"జాతీయ భద్రత దృష్ట్యా, అన్ని మీడియా ప్లాట్ఫారమ్లు, వార్తా సంస్థలు , సోషల్ మీడియా వినియోగదారులు రక్షణ మరియు ఇతర భద్రతా సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను నివేదించేటప్పుడు అత్యంత బాధ్యత వహించాలని, ప్రస్తుత చట్టాలు ,నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు" అని పేర్కొన్నారు.

ప్రత్యేకంగా రియల్-టైమ్ కవరేజ్, దృశ్యాల ప్రసారం, రక్షణ కార్యకలాపాలు , సైన్యం కదలికలకు సంబంధించిన సమాచారం బహిర్గతం చేయొద్దని చెప్పింది. సున్నితమైన సమాచారాన్ని ముందస్తుగా బహిర్గతం చేయడం వల్ల అనుకోకుండా శత్రువులకు సహాయం చేసినట్టే అవుతుందని అన్నారు. దేశం ప్లాన్ను అమలు చేయడంలో ఇబ్బంది కలగడమే కాకుండా సైన్యం భద్రతకు ప్రమాదం కలిగించవచ్చు అని తెలిపారు.

కార్గిల్ యుద్ధం, ముంబై ఉగ్రవాద దాడుల సమయంలో ఇలాంటి ఘటనలు ముప్పు తెచ్చినట్టు మంత్రిత్వ శాఖ చెప్పుకొచ్చింది. 'అపరిమిత కవరేజ్ జాతీయ ప్రయోజనాలపై ఊహించని ప్రతికూల పరిణామాలను కలిగించిందని' ఆందోళన వ్యక్తం చేసింది.

"గత ఘటనలు బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ ప్రాముఖ్యత గుర్తు చేస్తున్నాయి. కార్గిల్ యుద్ధం, ముంబై ఉగ్రవాద దాడులు (26/11), కాందహార్ హైజాక్ ఘటనల సమయంలో అపరిమిత కవరేజ్ ప్రతికూల పరిణామాలకు కారణమైంది " అని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

కేబుల్ టెలివిజన్ నెట్వర్క్స్ (సవరణ) నియమాలు, 2021లోని రూల్ 6(1)(%జూ%)ని పాటించాలని మంత్రిత్వ శాఖ అన్ని టీవీ ఛానెల్లకు సూచించింది. "భద్రతా దళాలు చేసే ఏదైనా ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ఏ కేబుల్ సర్వీస్లో ప్రసారం చేయకూడదు. దీనిలో మీడియా కవరేజ్ సంబంధిత ప్రభుత్వం నియమించిన అధికారి ఇచ్చిన బ్రీఫింగ్కు మాత్రమే పరిమితం కావాలి. అటువంటి ఆపరేషన్ ముగిసే వరకు ఇది పాటించాలి." అని వెల్లడించింది.

పాకిస్థాన్ సరిహద్దుల్లో కవ్వింపుల చర్యలు పాల్పడుతోంది. ఓవైపు చర్చలు ప్రస్తావన తీసుకొస్తూనే మరోవైపు భారత్ సైన్యాన్ని రెచ్చిగొడుతోంది. భారత్ సైన్యం కూడా వాళ్లకు దీటుగానే జవాబు ఇస్తోంది. ఇంకోవైపు ఏప్రిల్ 22న జరిగిన దాడిలో ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన వారి ఇళ్లను సైన్యం కూల్చి వేస్తోంది. వివిధ మార్గాల్లో సేకరించిన సమాచారం మేరకు ఈ చర్యలు చేపడుతోంది.

## తహాశిల్దార్ ను కలిసిన యాదవ సంఘం నాయకులు



మంథని మన ప్రజావాణి26 ఏప్రిల్

ఇటీవల బదిలీ పై మంథని మండలానికి తహసీల్దార్ గా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని యాదవ సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం నాయకులు పెరవేన లింగయ్య యాదవ్, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, బోగొండ రవి యాదవ్,కనవేన రమేష్ యాదవ్, అప్పల కుమార్ యాదవ్, కనవే న ఓదెలు యాదవ్,మొగిలి శ్రీనివాస్ యాదవ్ తో పాటు మంథని శ్రీనివాస్, కన్నూరి బాపు లు పాల్గొన్నారు.

## ఈ నెల 28 న ప్రజావాణి కార్యక్రమం రద్దు..



నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి "ఆర్.ఓ.ఆర్" చట్టం పై అవగాహన సదస్సులు గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నందున ఈ నెల 28 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని , ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా లోని ప్రజలంతా గమనించి , ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని , అధికారులకు సహకరించాలని కోరారు.

## బీబీనగర్ మండలంలో జైబాపు జైభీమ్ జైసంవిధాన్...




## రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర.. పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 /
మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి

ఏఐసీసీ , టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల ఎమ్మార్వో కార్యాలయం నుండి గ్రామ పంచాయితీ వరకు జై-బాపు , జై-భీమ్ , జై-సంవిధాన్. రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్రలో పాల్గోన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ , అంబేద్కర్ లను గౌరవించు కోవాలని , రాజ్యాంగాన్ని పరి రక్షించాలని , దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తూ , కించపరుస్తూ , వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తూ , అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజేపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని దిశ నిర్దేశం చేశారు. భువనగిరి నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు , స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని , రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరుజిల్లా చింతలపూడిలో కార్మికుల దినోత్సవం మేడే ను విజయవంతం చేయండి.

**-కరపత్రం రిలీజ్ చేసిన ఏపీ ఆర్ సి ఎస్**

పలాస, ప్రజావాణి ప్రతినిధి



ఉద్యోగాలు తొలగింపు కాంట్రాక్టు కార్మిక వ్యవస్థకు నిరసనగా ప్రపంచ కార్మిక వర్గ పోరాట దినమైన 139 వ మే డే ను విజయవంత చేయాలి

ఏ చికాకు నగర కార్మికులు 1986 లో మే 1 నాడు 8 గంటల పని కోసం పోరాడుతూ హే మార్కెట్ వద్ద సమావేశమై తమ వేడి నెత్తురులను ఎర్ర జెండాగా ఎగరవేసి విజయం సాధించారు దాన్ని 139వ సంవత్సరాలుగా మనం మే డే పోరాట దినంగా జరుపుకుంటున్న%శీ% 8 గంటల పని 8 గంటలు విశ్రాంతి ఎనిమిది గంటల వినోదం అంటూ మేడే పోరాట స్ఫూర్తిని ప్రపంచమంతా చాటి చెబుతున్నాం కగార్ దాడులను ఆపి ఆదివాసులను రక్షించాలని మే డే సందర్భంగా డిమాండ్ చేస్తూ ఎర్రజెండా ఎగరవేస్తం ఫ్యాక్టరీలోను కార్మిక బస్తీలోనూ గ్రామాల్లోనూ సభలు సమావేశాలతో మే డే పోరాట స్ఫూర్తిని పంచుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని పిలుపునిద్దాం ఈ పోరాటాల అన్నిటిలో కలిపి నడుస్తున్న ఏఐఎఫ్ టు యు నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో కార్మికుల కోసమే కాదు కార్మిక కర్షక రాజ్యం ఏర్పడాలని నినతిస్తుంది 1923లో చెన్నైలో మొదటిసారి మే డే జరిగింది మొదలు సోలాపూర్ కమ్యూని స్థాపించి చరిత్రను చాటింది తన శ్రామిక వర్గ అంతర్జాతీయతను చాటుతూ విప్లవ కార్మిక సంఘాల ఐక్యతను కాంక్షిస్తుంది దీనిని మేడే దినంగా చాటుతూ కదలి రావాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తుంది డిమాండ్స్

కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులను కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని నాలుగు కార్మిక కోడ్లను రద్దుచేసి 44 కోడ్లుగా కొనసాగించాలి భవన రవాణా రంగా కార్మికుల సమస్యలతో పాటు అసంఘటితకరంగా కార్మిక సమస్యలన్నీ పరిశీలించాలి మే 20వ తారీకున జరిగే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మె విజయవంత%శీ% చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం డిమాండ్ చేస్తుంది ఈ సందర్భంగా మే డే సంబంధించిన కరపత్రాన్ని చింతలపూడి మండలం లింగగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి భాస్కర్ చేతుల మీదుగా కరపత్రాన్ని పార్టీ కార్యకర్తలు సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ కార్యదర్శి బాబురావు బత్తుల జిల్లా కమిటీ సభ్యులు కొండా రాము పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి మహిళా నాయకురాలు భూమక్క కుర్రాజులు మేడే వెంకటేష్ రమేష్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తాం...

**ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డుల పంపిణీ.**
**భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం.**
**సామాన్య రైతుకు అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ఆవిష్కరణ.**
**ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.**
**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**



యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 /
మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి

భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం చూపుతాం. సామాన్య రైతుకు అర్థమయ్యేలా భూ భారతి పోర్టల్ ఆవిష్కరణ. రైతాంగానికి భరోసా నిస్తూ , భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించడం జరిగిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శని వారం రోజు బీబీనగర్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని దానికి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి భూ సమస్యలు లేకుండా చూస్తారన్నారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు , ఇతర నిపుణులతో చర్చించి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా రూపొందించిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా , కష్టాలను తీర్చేలా ప్రభుత్వం భూ హక్కుల చట్టం భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని , ఇక పై భూ సమస్య ఉండదని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు భూ సమస్యల పరిష్కారానికి అపీల్ వ్యవస్థ ను భూభారతి చట్టం లో పొందుపరిచారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి వీలుగా తహసిల్దార్ స్థాయి నుంచి సీసీఎల్ఏ వరకు భూ సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి రైతుకు అర్థమయ్యే విధంగా సెక్షన్ల వారీగా భూభారతి చట్టాన్ని రైతులకు క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. గ్రామాలలో అవగాహన లేని రైతులకు భూభారతి చట్టంతో అవగాహన కల్పించి భూ సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఇకపై గ్రామ , మండల , జిల్లా స్థాయిలో భూ సమస్య లేదు అని ప్రకటించే వరకు జిల్లా యంత్రాంగం జవాబు దారీతనంతో , పార దర్శకంగా పనిచేస్తుందన్నారు. భూ భారతి భూ సమస్య పరిష్కారానికి మంచి చట్టం అని , రెవెన్యూ అధికారులకు కూడా భూ భారతి చట్టం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం సులభతరంగా న్యాయ బద్ధంగా ఉందన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని , నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూ భారతి చట్టం ద్వారా రెండుఅంచెలు అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు సత్వరమే పరిష్కార మవు తాయన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా తగిన న్యాయం జరుగుతుందని , రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా , సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ , కంప్యూటరీకరణ చేస్తామని , భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి , సంబందిత అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య అవగాహన సదస్సు




ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

నేలకొండపల్లి మండలం, అంబేద్కర్ నగర్ లో హెూలీ గాస్పల్ సొసైటీ నేతృత్వంలో గ్రామ ప్రజలలో ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరమైన అలవాట్లు కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు, గుట్కా కైనీలకు, దూరంగా ఉండాలని ఉద్ఘాటించారు. అలాగే, ఈ సమ్మర్ లో ఎండ వేడిమి కి జాగ్రత్తగా ఉండాలని, తాజా పండ్లు కూరగాయలు, ఆకుకూరలు, ఎక్కువ నీరు తీసుకోవాలని సూచించారు. అలాగే, అంటు వ్యాధులు ప్రబలకుండా,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, అలాగే మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేదలకు, ఉచితంగా మందులు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు, వెంకటేశ్వర్లు, జిల్లపల్లి నాగేశ్వరరావు, సత్యపాల్, నరేష్ పాల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాద చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26 (మన ప్రజావాణి) :



కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిని నిరాశిస్తూ హిందువులను గుర్తించి చంపటం సోషనీయమని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్యపు ప్రభు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో శంషాబాద్ మున్సిపల్ పట్టణంలో సిపిఐ కార్యాలయంలో ఐ టి యు సి జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులను మతపరంగా గుర్తించి హతమార్చడం సోషనీయమని అన్నారు. ఈ విషయంపై దేశం అంతా ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు. యువత మహిళలు ఆధ్యాత్మిక సంఘాలు నేతలు వ్యాపారస్తులు రాజకీయ నాయకులు వివిధ పార్టీ నేతలు హిందూ బంధువులు అండగా ఉండాలని కోరారు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగడ సానుభూతిని తెలియజేశారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఒక్క నిమిషం చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెన్నెలా, మండలంలో టిడిపి పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్డుల పంపిణీ.

బెల్లంపల్లి, ఏప్రిల్ 26 ప్రజావాణి



తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత కార్డుల ను గ్రామపంచాయతీ మండలా వారిగా పార్టీ కార్యకర్తలకు నాయకులకు కొత్తగా సభ్యత్వం తీసుకున్న వాళ్లకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు వేజెండ్ల కిషోర్ బాబు ఆదేశానుసారంగా సభ్యత్వ గార్డులను అందజేసిన పార్లమెంట్ కో- కన్వీనర్ టి మణి రామ్ సింగ్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కొరకు వంద రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ మెడికల్ సదుపాయం పిల్లలు చదువుకొనుటకు విద్యా అవకాశాలు బడుగు బలహీన వర్గాల లకు మహిళలకు 33% రిజర్వేషన్ సమైక్య ఆంధ్రాలో ఉన్నప్పుడు తెలంగాణలో హైటెక్ సిటీ స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్స్ పెట్టి ప్రపంచ దేశాలలో మన రాష్ట్రాల వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించి సింగరేణిలో కూడా 35 నుంచి 40 వేల మందికి పరుగు పందేల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినటువంటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కనుక ప్రతి కార్యకర్త గ్రామాలలో మండలాలలో ప్రజలలో తిరిగి వారి కష్టసుఖాలలో పాలుపంచుకొని తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెద్ద పెల్లి పార్లమెంట్ కో కన్వీనర్ టి మణి రామ్ సింగ్ నిన్నల మండల అధ్యక్షులు గణేష్ సింగ్ ఉపాధ్యక్షులు భూకాల శంకర్ కొద్దిని ఎడ్ల కిష్టయ్య మీ నువ్వు చిన్నయ్య ముష్కే రవి పల్లె వెంకటి అంబర్ల రాములు వెంకటి పల్లె చిన్నయ్య మానేపల్లి వెంకటి ఎం లక్ష్మి సువర్ణ బాయ్ ఉషారాణి ఎం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ.









**చూడతరమా స్వర్ణగీరీశున్ని**
**నిత్య కళ్యాణ మహెూత్సవం.**
**అంగరంగ వైభవంగా**
**శ్రీనివాసుడికి తీరు వీది ఉత్సవం సేవ.**
**బంగారపు ఉయ్యాలపై ఆసీనులై భక్తులకు**
**దర్శనమిచ్చిన వెంకన్న.**

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 26 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు

ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.

స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హెూమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఖమ్మం జిల్లా అధికారులను కలిసిన లింగాల రవికుమార్







ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

ఈనెల 29న ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ముగింపు ఉత్సవాలు అంబేద్కర్ ప్రజా చైతన్య బాట కార్యక్రమంలో పాల్గొనాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ .జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ సన్యాసయ్య జిల్లా పంచాయతీ అధికారిని శ్రీమతి ఆశాలత ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కర్లపూడి నవీన్ బీసీ వెల్ఫేర్ అధికారి జి జ్యోతి జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని బి కళావతి బాయి జిల్లా ట్రైబుల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ విజయలక్ష్మి మత్స్యశాఖ జిల్లా అధికారి శివప్రసాద్ మైనింగ్ జిల్లా అధికారి ఆర్ సాయినాథ్ మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి డాక్టర్ పురంధర్ టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి కలిసి వివిధ ప్రజా సమస్యల చర్చించి ఈనెల 29న నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ముగింపు ఉత్సవాలు అంబేద్కర్ చైతన్య బాట కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వానించారు.

# ధరణితో కానీ..
# భూ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం..







**భూమి కొనాలన్నా.. అమ్మాలన్న భూ భారతి పోర్టల్ ద్వారానే సాధ్యం. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి

ధరణి వల్ల కాని భూ సమస్యలు- భూభారతి (కొత్త ఆర్ఓఆర్ ) చట్టం ద్వారా పరిష్కారం. భూ సమస్యలు ఇకపై గ్రామాలలోనే రెవెన్యూ యంత్రాంగమే పరిష్కరిస్తుంది. ఇకపై భూమి కొనాలన్నా , అమ్మాలన్న భూ భారతి పోర్టల్ ద్వారా నేరుగా భూమి విలువలు తెలుసుకోవచ్చని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. శనివారం రోజు ఆలేరు , గుండాల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ధరణి లోపాలకు భూ భారతి చట్టం భూ సమస్యలకు చెక్ పెట్ట నున్నదన్నారు. దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా కు మోక్షం కలగనున్నదన్నారు. ధరణిలో తప్పుగా నమోదైన వివరాలు సవరించుకునే విధంగా ప్రభుత్వం భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం రూపొందించిందని , నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్ , మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుంది. భూ సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు పెట్టి రెవెన్యూ అధికారులు భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా భూ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన , ప్రజల అభిప్రాయాలకు అను గుణంగా రైతులు , ఇతర నిపుణుల సూచనలు సలహాలతో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవద్దని ప్రభుత్వం దీర్ఘ ఆలోచన చేసి భూ భారతి చట్టాన్ని రూపొందించారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం "భూభారతి- ఆర్ఓఆర్ చట్టం" తీసుకొచ్చిందని , ఇక పై భూ సమస్య ఉండవని అన్నారు. ఇకపై భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం తోపాటు భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టం లో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి ఆర్ఓఆర్ చట్టం ప్రతి రైతు అవగాహన కలిగి తమ భూ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. పేద ప్రజల భూ సమస్యలు ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేనందున నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం లో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని , భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగు తుందని , రెవెన్యూ శాఖ సిబ్బందికి కూడా భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. తాసిల్దార్ పరిధిలో పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తామని , కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కరించు కోవచ్చు అన్నారు. పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు , ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా , సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ , కంప్యూటరీకరణ చేస్తామని , భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించి భూ సమస్య లేని జిల్లాగా జిల్లా యంత్రాంగం పట్టుదలతో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి , మండల స్పెషల్ అధికారి గోపాల్ , సంబందిత అధికారులు , ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం చీఫ్ ఇంజనీర్
# బంధువుల ఇళ్లపై ఏసీబీ దాడులు, సోదాలు







ఉమ్మడి ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి ఎదురుగడ్డలో నీటిపారుదల శాఖ (కాలేశ్వరం) ఇంజనీర్ ఇన్ చీఫ్ భూక్య హరి రామ్ బంధువుల ఇళ్లలో ఏసీబీ డీఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో సోదాలు దాడులు నిర్వహించారు. భూక్య హరి రామ్ సొంతూరు కొత్తగూడెం ఎదురు గడ్డలో ఆయన నివాసంలో అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. అదే విధంగా హైదరాబాదులో ఏసీబీ దాడులు శనివారం జరుగుతున్న క్రమంలో బంధువుల లో కూడా సోదాలు జరగటం అధికారుల్లో గుబులు రేపుతుంది. కాగా ఏసీబీ దాడులు సోదాలు వ్యవహారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది.

## విజ్ఞాన్ హైస్కూల్ వార్షికోత్సవ సంబురాలు




- ప్రిన్సిపాల్ గణేష్, సురేందర్ ఆధ్వర్యంలో లహరి గ్రాండ్ లో ఘనంగా వేడుకలు

రాజన్న సిరిసిల్ల //మన ప్రజావాణి

విద్యతో పాటు వినయం కూడా అంతే అవసరం అని విజ్ఞాన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గణేష్, సురేందర్ అన్నారు. విజ్ఞాన్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను సిరిసిల్ల పట్టణం లోని లహరి గ్రాండ్ లో ఘనంగా నిర్వహించి జ్యోతి ప్రజ్వలనా చేసి నిర్వహించుకున్నారు. అనంతరం పాఠశాల పిల్లలు వారి వారి నృత్యాలతో అందరిని అలరించి వారి ప్రతిభను చాటారు. అనంతరం వారు మాట్లాడుతూ....పిల్లలకు విద్య ఎంత అవసరమో వినాయం కూడా అంతే అవసరమని అన్నారు. పాఠశాలలో చెప్పే విద్యతో పాటు తల్లి దండ్రుల కృషి కూడా కావాలని సూచించారు.విద్యార్థులకు మొదటి గురువు తల్లి దండ్రులు అని రెండవ గురువులు ఉపాధ్యాయులు అని గుర్తు చేశారు.విశ్వ భారతి తో మొదలుకొని ఎంతో కష్టపడి ఒడిదుడుకులను ఎదురుకొని ముందుకు వెళ్తూ విజ్ఞాన్ లో విలీనం చేసి 2008 సం లో 80 మంది విద్యార్థుల తో మొదలు కొని 2025 వరకు ఘన విజయం సాధించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా లో 3వ స్థానం లో ఉన్నాం అని హర్షం వ్యక్తం చేశారు.. ఇంతటి ఎదుగుదలకు సహకరించిన తల్లి దండ్రులకు, హైస్కూల్ మానేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంతటి ఘన విజయానికి తల్లి దండ్రుల కృషి వల్లే సాధించుకున్నామని తెలిపారు.



## ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ నేలకొండపల్లి లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

కశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పౌరులు మరణించడాన్ని నిరసిస్తూ నేలకొండపల్లి లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఉగ్రదాడి లో మరణించిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మరణించిన ఒక్కో కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం యాభై లక్షలు ఏక్స్గ్రేషియా ఇవ్వడం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా కేంద్రం సరైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్,కోడాలి గోవిందరావు,ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు, మామిడి వెంకన్న, దోసపాటి శేఖర్,దండా సత్యనారాయణ,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజామియా, గోపి ఉపేందర్,కుక్కల హనుమంతరావు,కడియాల నరేష్,కోడాలి సునీల్,మధార్, సూరేపల్లి రవి,యడవల్లి హూస్సేన్,కోమ్మరబోయిన సీతా సూరేపల్లి రామారావు,మక్తాల రామక్రిష్ణ,కోండబాల రాంబాబు, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి శ్రీను,రాంబాస్కర్,నర్సయ్య, చిట్యాల సైదులు,వాకా శ్రీనాథ్,సోమనబోయిన సాయి నవీన్,కోమ్మరి నరేష్,కైలాసపు వెంకటేష్,షేక్ పాషా, అబ్దుల్,మైబూఆలీ,గునగంటి కోటేశ్వరరావు,మోర మల్లయ్య,సోడేపోంగు వెంకన్న,లక్కం శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక
LOCAL NEWS
ఆదివారం 27 ఏప్రిల్ 2025

# మిషన్ రెడీ.. పాక్‌కు భారత ఆర్మీ స్ట్రాంగ్ మెసేజ్

పెహల్‌గామ్ ఉగ్రదాడి తో భారత్ పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు భారత ఆర్మీ (%×అంఋఅ ాతీఎం%) బలమైన సందేశాన్ని పంపింది. 'సిద్ధంగా.. అప్రమత్తంగా ఉన్నాం' అంటూ వీడియోను ఎక్స్‌లో పంచుకుంది. 'మిషన్ రెడీ.. ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా. దేనికీ భయపడం. ఏదీ మమ్మల్ని ఆపదు. ఎల్లప్పుడూ సిద్ధంగానే..' అంటూ జవాన్ల విన్యాసాలకు సంబంధించిన వీడియోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ వీడియో చూస్తుంటే పాక్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

%కాగా, మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్‌లో ఆర్మీ దుస్తుల్లో అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. ఈ నరమేధంలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై భారత్ ఆగ్రహంతో ఉంది. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ ఘటనకు పాల్పడిన వారికి కలలో కూడా ఊహించని రీతిలో శిక్ష ఉంటుందంటూ



ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

దీనికి తోడు.. ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వద్ద దాయాదిదేశం కవ్వింపులకు పాల్పడుతోంది. భారత సైనికులపై కాల్పులు జరుపుతోంది. అయితే వాటిని భారత ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్ %-% పాక్ మధ్య యుద్ధం జరిగే అవకాశాలు ఉన్నాయంటూ అంచనాలు వెలువడుతున్నాయి. అయితే, భారత్ మాత్రం ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. దీంతో దాయాది దేశంపై భారత్ ఏ రకంగా ప్రతీకారం తీర్చుకోబోతోందన్న ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు భారత ఆర్మీ పెట్టిన పోస్ట్ ఈ ఆసక్తిని మరింత పెంచినట్లైంది.

## పహాల్గాం లో హిందువుల పై దాడులను ఖండిస్తూ రుద్రంగి మండలం శనివారం బంద్ పాటించడం జరిగింది



మన ప్రజావాణి // రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి :మండలంలో పహాల్గాం లో హిందువులనే లక్ష్యంగా చేస్తూ ఉగ్ర మూకలు చేసిన దాడులను ఖండిస్తూ దాడిలో ప్రాణాలను కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు, అన్ని వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు,హెటల్స్ %ం% షాపింగ్ మాల్స్ స్వచ్ఛందంగా, శాంతి యుతంగా బంద్ పాటించి ర్యాలీలో పాల్గొన్నారు



# భారత్ సమ్మిట్‌లో ఇండియా మ్యాప్ వివాదం

**ఫ్లెక్సీలలో సరిగా కనిపించని కశ్మీర్**
**కాంగ్రెస్ పార్టీపై విమర్శల వెల్లువ**
**కోమటిరెడ్డి పోస్టుతో వెలుగులోకి**
**కాసేపటికే పోస్టును డిలీట్ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**




హైదరాబాద్, ఏప్రిల్ 26 : జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన మారణహోమంపై దేశమంతా రగిలిపోతున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ మరో వివాదంలో చిక్కుకుంది. భారత్ సమ్మిట్ 2025లో ముద్రించిన భారత చిత్రపటం వివాదానికి దారితీసింది. భారత భౌగోళిక స్వరూప చిత్రపటంలో జమ్ముకశ్మీర్ చిత్రాన్ని సరిగా ముద్రించలేదని, నిరుడు డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో ఏర్పాటు చేసిన చిత్రపటాన్నే భారత్ సమ్మిట్‌లోనూ ప్రదర్శించారని తెలంగాణ బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది.

**రాజగోపాల్‌రెడ్డి పోస్టుతో వెలుగులోకి**

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25-26 మధ్య 'భారత్ సమ్మిట్ 2025' నిర్వహించారు. దాదాపు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. సమ్మిట్‌లో ఏర్పా టు చేసిన దేశ చిత్రపటం తప్పుగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమ్మిట్‌లో తాను పాల్గొన్న ఫొటోలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఓ ఫొటోలో రాజగోపాల్‌రెడ్డి వెనుక దూరంగా కనిపిస్తున్న భారత చిత్రపటంలో జమ్మూకశ్మీర్‌ను పూర్తిగా ముద్రించనట్టుగా అస్పష్టంగా ఉన్నది. ఇది వివాదానికి కారణమైంది. స్పందించిన బీజేపీ నేతలు కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. జరిగిన నష్టాన్ని పసిగట్టిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రాజగోపాల్‌రెడ్డికి సమాచారం అందించి అప్రమత్తం చేసింది. దీంతో ఆ తర్వాత కాసేపటికే ఆ పోస్టును ఆయన డిలీట్ చేశారు.

**పోస్టు డిలీట్ చేసినా..**

రాజగోపాల్‌రెడ్డి పోస్ట్ చేసిన ఫొటోలను స్క్రీన్‌షాట్ తీసిన బీజేపీ కార్యకర్తలు, నెటిజన్లు దానిని వైరల్ చేశారు. దీనిని ఆయుధంగా మార్చుకున్న బీజేపీ కాంగ్రెస్‌ను దేశద్రోహ పార్టీ అని దుమ్మెత్తి పోస్తూ పోస్టులు పెట్టారు. తెలంగాణ బీజేపీ అధికారిక 'ఎక్స్' ఖాతాలోనూ దానిని షేర్ చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ మ్యాప్‌లో లడఖ్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను ఉద్దేశపూర్వకంగానే తొలగించారని ఆరోపించింది. దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.

**ఇదే మొదటిసారి కాదు**

కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇదే మొదటిసారి కాదు. గత డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఇలాంటి వివాదమే చోటుచేసుకుంది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో కశ్మీర్, లేహ్ లేకుండానే భారత చిత్రపటాన్ని ముద్రించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇప్పుడు మరోసారి అలాంటి వివాదంతోనే తెలంగాణ కాంగ్రెస్ విమర్శలపాలైంది.

## వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోంది.. టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్



రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా ఆదివారం జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా తెలంగాణ సబ్బండవర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలిరావాలని సూచించారు.

పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్టాత్మక సభ కావడంతో సభకు హాజరయ్యే వారంతా గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలిరావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున ఉందని, వారందరినీ సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలని తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలివచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టుకుని ఉత్సాహంగా బయలుదేరాలని సూచించారు. ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలివచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించామని, దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలని చెప్పారు.

సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదని, నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలని సూచించారు. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. సభకు చేరుకునే వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి చోట మంచినీటి బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ గారి ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొని ఉందని, రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



## శరీరం హైడ్రేట్‌గా ఉండాలంటే కొబ్బరి నీళ్లు తీసుకోవడం తప్పనిసరా..?



వేసవి వస్తుందంటేనే భయమైతుంది. మండే ఎండలను తలుచుకుంటే వామ్మో అనిపిస్తుంది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దాంతో బాడీని హైడ్రేట్‌గా ఉంచుకోవడం కోసం రకరకాల ప్రయాసలు పడాల్సి వస్తుంది. కొబ్బరి బోండాలు, చెరుకు రసం, నిమ్మ రసం, వాటర్ మిలన్ లాంటి వాటిని ఆశ్రయిస్తుంటారు. ముఖ్యంగా కొబ్బరి బొండాలపై ఎక్కువగా ఆధారపడుతారు. దాంతో వేసవి వచ్చిందంటే కొబ్బరి బోండాల ధరలు అమాంతం పెరిగిపోతాయి. అయితే వాస్తవానికి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో కొబ్బరి నీరు దివ్య ఔషధం ఏమీ కాదని, తరచూ మంచి నీళ్లు తాగితే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. రోజూ అరటిపండు తిని నీళ్లు తాగితే బాడీ డీహైడ్రేట్ అయ్యే ప్రమాదమే ఉండదని అంటున్నారు.

చాలామంది వేసవిలో కొబ్బరి నీళ్లు తాగకపోతే వేడి చేస్తుందని, ముక్కు నుంచి రక్తం కారుతుందని చెబుతుంటారు. కానీ అది వాస్తవం కాదు. అలాంటి సమస్య ఉంటే ఈఎన్‌టీ వైద్యుడిని సంప్రదించాలే గానీ కొబ్బరినీరు తగ్గిస్తుందని అపోహ పడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే చాలామంది మూత్రపిండాల్లో రాళ్లను నివారించడానికి కొబ్బరి నీరే మంచిదనుకుంటారు. అది కూడా సరైనది కాదు. ఎందుకంటే కొబ్బరినీటిలో పోషకాలు ఉన్నాయికానీ వాటికి మూత్రపిండాల్లో రాళ్లను తగ్గించేంత శక్తి అయితే ఉండదని నిపుణులు చెబుతున్నారు. కేవలం వడదెబ్బ తగిలినప్పుడు మాత్రమే కొబ్బరి నీరు తాగితే తక్షణం శక్తిని ఇస్తుందంటున్నారు.

ముఖ్యంగా విరేచనాలు, మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడుతున్నవారికి అలసట బారిన పడకుండా ఉండేలా వైద్యులు నీళ్లకు బదులుగా కొబ్బరి బోండాలను సూచిస్తారని నిపుణులు చెబుతున్నారు. అంతేతప్ప ఆ సమస్యలకు కొబ్బరి నీళ్లు ఔషధం ఏమాత్రం కాదని అంటున్నారు. ఒకవేళ కొబ్బరి బోండాలు సరసమైన ధరల్లో దొరికితే కొనుక్కుని తాగడంతో నష్టమేం లేదని, కానీ కొబ్బరి నీళ్లను ఒక దివ్య ఔషధంగా భావించి ధర ఎంతైనా వెచ్చించడం అనవసరమని చెబుతున్నారు.

## మన చుట్టూ పరిసరాల్లోనే ఉండే చెట్టు ఇది.. అంత తక్కువ అంచనా వేయకండి..!

మన చుట్టూ పరిసరాల్లో అనేక చెట్లు పెరుగుతుంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉన్న చెట్లు అనేకం ఉంటాయి. కానీ అలాంటి చెట్ల గురించి చాలా మందికి తెలియదు. అలాంటి వాటిల్లో రావి చెట్టు కూడా ఒకటి. దేవాలయాల్లో మనకు రావి చెట్టు ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి చాలా మంది పూజలు చేస్తుంటారు. ఆధ్యాత్మిక పరంగానే కాక రావి చెట్టు ఆరోగ్య పరంగా కూడా లాభాలను అందిస్తుంది. దీని బెరడు, ఆకులు, వేళ్లను అనేక వ్యాధులకు ఔషధంగా ఉపయోగిస్తారు. ఆయా భాగాలతో అనేక ఆయుర్వేద ఔషధాలను కూడా తయారు చేస్తారు. రావి చెట్టు వల్ల మనకు ప్రయోజనాలు కలుగుతాయి. దీని భాగాలను సరిగ్గా ఉపయోగిస్తే అనేక లాభాలను పొందవచ్చు.

షుగర్ సమస్యకు..

డయాబెటిస్ ఉన్నవారికి రావి చెట్టును వరంగా చెప్పవచ్చు. రావి చెట్టు ఆకులను తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ ఉదయం, సాయంత్రం 2 పూటలా భోజనానికి 30 నిమిషాల ముందు సేవిస్తుండాలి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రావి చెట్టు ఆకులను తీసుకుని మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని పాదాలకు రాసుకుని గంట సేపు అయ్యాక కడిగేయాలి. రాత్రి పూట ఈ మిశ్రమాన్ని పాదాలకు రాసుకుని పాదాలకు కవర్ లాంటిది చుట్టుకోవాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా పాదాల పగుళ్లు తగ్గి పాదాలు మృదువుగా మారుతాయి. రావి చెట్టు బెరడును తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలిస్తుండాలి. రోజూ ఇలా చేస్తుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.



మలబద్దకం తగ్గేందుకు..

బాగా పండిన రావి చెట్టు పండును రోజూ రాత్రి పూట నిద్రకు ముందు తినాలి. దీంతో మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. రావి చెట్టు పండ్లను తింటుండడం వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. ఆకలి లేని వారు ఈ పండ్లను తింటే అజీర్తి తగ్గుతుంది. ఆకలి బాగా అవుతుంది. బాగా పండిన రావి చెట్టు పండ్లను తింటుంటే ఆస్తమా నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. రావి చెట్టు ఆకలను 2 లేదా 3 తీసుకుని వీటికి 50 గ్రాముల బెల్లం కలిపి మొత్తం మిశ్రమాన్ని చిన్నపాటి గోళీల్లా తయారు చేసుకోవాలి. దీనిని ఉదయం, సాయంత్రం ఒక్కొక్కటి చొప్పున తీసుకోవాలి. దీంతో కడుపు నొప్పి తగ్గుతుంది.

రక్త శుద్ధికి..

రావి చెట్టు పండ్లకు కాస్త తేనె కలిపి తింటుంటే రక్తం తయారవుతుంది. రక్త శుద్ధి జరుగుతుంది. రక్తంలో ఉండే మలినాలు తొలగిపోతాయి. అలాగే ఇన్ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. రావి చెట్టు ఆకుల నుంచి రసం తీసి దాన్ని చెవిలో 2 లేదా 3 చుక్కల మోతాదులో వేస్తుండాలి. దీంతో చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతుంది. చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. రావి చెట్టు పండ్లను ఎండ బెట్టి పొడి చేసి దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని పాలలో కలిపి రోజూ రాత్రి తాగాలి. దీని వల్ల పురుషుల్లో లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. నపుంసకత్వం తగ్గుతుంది. రావి చెట్టు బెరడును కషాయంలా కాచి తాగుతుంటే దురదలు తగ్గుతాయి. అన్ని రకాల చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా రావి చెట్టు మనకు ఎంతో మేలు చేస్తుంది.

## నేరేడు పండ్లను విడిచిపెట్టకుండా తినండి.. ఎన్ని లాబాలో తెలిస్తే ఇప్పుడే తింటారు..

వేసవి కాలంలో మనకు అనేక రకాల సీజనల్ పండ్లు లభిస్తుంటాయి. వాటిల్లో నేరేడు పండ్లు కూడా ఒకటి. వేసవి కాలం ముగింపు దశకు వచ్చే సరికి ఈ పండ్లు మనకు చాలా ఎక్కువగా లభిస్తాయి. అయితే ఈ పండ్లను తినేందుకు అసలైన సీజన్ ఇదే. నేరేడు పండ్లను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. నేరేడు పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో నేరేడు పండ్లు, వాటి విత్తనాలను ఉపయోగిస్తారు. అనేక వ్యాధులను నయం చేసేందుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లను తింటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

రోగ నిరోధక శక్తికి..

నేరేడు పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. లేదా ఈ పండ్లకు చెందిన విత్తనాలను పొడిగా చేసి దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజానికి 30 నిమిషాల ముందు తాగుతుండాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన ఆస్ట్రింజెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

గుండె ఆరోగ్యానికి..

నేరేడు పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో పాలిఫినాల్స్ ఇంకా ఆంథో సయనిన్స్ ఉంటాయి.



ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గుతాయి. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గాలనుకునే వారికి..

నేరేడు పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. అంత సులభంగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ పండ్లను తింటే శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే జీర్ణాశయం, పేగుల్లో అల్సర్లు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే పుండ్లు త్వరగా మానిపోతాయి. విరేచనాల సమస్య ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. ఇలా ఈ పండ్లతో మనం అనేక లాభాలను పొందవచ్చు.



# అఖండ తాండవం సెప్టెంబర్‌లోనే

సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో బాలకృష్ణ 'అఖండ 2 తాండవం' ముందు వరుసలో ఉంటుంది. హ్యాట్రిక్ హిట్స్ సింహా, లెజెండ్, అఖండ చిత్రాల తర్వాత బాలయ్య, బోయపాటిశ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'అఖండ2'పై అంచనాలు ఆకాశమంత ఎత్తులో ఉన్నాయి. పైగా బాలకృష్ణ కెరీర్‌లో వస్తున్న తొలి పానిండియా సినిమా 'అఖండ 2' కావడం విశేషం. చిత్ర నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట దాదాపు 200కోట్ల భారీ వ్యయంతో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పక్కా ప్లానింగ్‌తో శరవేగంగా జరుగుతున్నది. ఇందులో అఖండ రుద్ర సికిందర్ అఘోరాగా బాలయ్య నటవిరాట్ స్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెబుతున్నారు. ఇదిలావుంటే.. ఈ సినిమా కొన్ని కారణాలవల్ల దసరా రేస్ నుంచి తప్పుకుందని, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుందంటూ పలు రూమర్లు సోషల్ మీడియాలో వినిపించాయి. వాటన్నింటికీ చెక్ పెడుతూ శనివారం బోయపాటి పుట్టినరోజు సందర్భంగా ఎక్స్‌లో చిత్ర నిర్మాతలు ఓ పోస్ట్ పెట్టారు. 'థియేటర్లలో మాస్ హిస్టీరియాను సృష్టించే క్రియేటర్.. మా 'అఖండ 2' దర్శకుడు బోయపాటి శ్రీనుకు పుట్టినరోజు శుభాకాంక్షలు. సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా 'అఖండ 2 -తాండవం' విడుదల కానుంది' అనేది ఈ పోస్ట్ సారాంశం. దీంతో 'అఖండ 2' విడుదలపై వస్తున్న రూమర్లన్నింటికీ ఫుల్‌స్టాప్ పడింది. అంటే.. థియేటర్లలో అఖండ తాండవం సెప్టెంబర్‌లోనే అన్నమాట.

# మమిత బైజు బంపర్ ఆఫర్

మలయాళం హీరోయిన్.. అందాల ముద్దుగుమ్మ మమిత బైజు గురించి పరిచయం అక్కర్లేదు. 'ప్రేమలు' సినిమా ద్వారా ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. చూసేందుకు చాలా చాలా సింపుల్ గానే ఉన్నా, నటన విషయంలో మాత్రం టూ టాలెంటెడ్ హీరోయిన్ గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ప్రజంట్ వరుస ఆఫర్లతో దూసుకుపోతున్న ఈ చిన్నదాని సంబంధించి, సోషల్ మీడియాలో ఇప్పుడు ఒక వార్త హాట్ టాపిక్ గా ట్రెండ్ అవుతుంది. మమిత బైజు సైలెంట్‌గా బడా పాన్ ఇండియా స్టార్ హీరో సినిమాలో అవకాశం అందుకుందట.. ఇంతకి ఎంటా మూవీ అంటే.. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ ప్రాజెక్ట్ ఓకె అయిన విషయం తెలిసిందే. అయితే ఈ భారీ చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుందట మమిత . ఇదే న్యూస్ ఇప్పుడు బాగా ట్రెండ్ అవుతుంది. దీంతో ప్రశాంత్ నీల్ తారక్ ప్రాజెక్టులో మమితా బైజు నా..? ఇది నిజంగా వెరీ బిగ్ ఆఫర్ అంటున్నారు నందమూరి ఫ్యాన్స్. అంతే కాదు ఆమె ఎక్కడో నక్క తోక తొక్కినట్టే ఉంది అని మాట్లాడుకుంటున్నారు.




# ఇరకాటంలో ఏఆర్ రెహమాన్



మ్యూజిక్ మాంత్రికుడు ఏఆర్ రెహమాన్ .. దక్షిణభారత చలనచిత్ర పరిశ్రమలో ఆయన గత 30 సంవత్సరాలుగా అనేక అవార్డులు అందుకున్నారు. ఆస్కార్ అవార్డ్ కూడా సాధించిన ఘనత ఆయనది. రెహమాన్ రూపొందిన ప్రతి పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంటాయి. అయితే ప్రజంట్ వరుస ప్రాజెక్ట్‌ల విషయం పక్కన పెడితే.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తున్నాడు రెహమాన్ . భార్యతో విడాకులు, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిక ఇలా పలు విషయాలతో హాట్ టాపిక్ అవుతున్నాడు. ఇక తాజాగా మరో ఇబ్బందుల్లో పడ్డాడు. కాపీరైట్ ఉల్లంఘన వివాదంలో రెహమాన్ చిక్కుకోవడం సంచలనంగా మారింది. 2022 లో మణిరత్నం దర్శకత్వంలో విడుదలైన 'పొన్నియిన్ సెల్వన్' చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందించగా, 2023లో పొన్నియిన్ సెల్వన్ రెండవ భాగం విడుదలైంది. కాగా ఈ మూవీలో 'వీర రాజ వీర' అనే పాట మంచి ఆదరణ పొందింది. అయితే ఈ పాట కాపీరైట్‌కు సంబంధించి కోర్టులో దాఖలైన కేసులో ఏఆర్ రెహమాన్ రూ. 2 కోట్లు చెల్లించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. గాయకుడు వాసిఫుద్దీన్ ఠాగూర్ తన తాత, తండ్రి రచించిన శివ స్తుతి సంగీతాన్ని, కాపీ కొట్టారని కోర్టులో పిటీషన్ దాఖలు చేయగా.. ఈ కేసులో శుక్రవారం మధ్యంతర తీర్పు వెల్లడించింది. సంగీత దర్శకుడు ఎ. ఆర్. రెహమాన్, చిత్ర నిర్మాణ సంస్థ మద్రాస్ టాకీస్ రూ.2 కోట్లును, చిత్రంలో క్రిడిట్ ను పిటిషన్ దారులకి అందించాలని ఆదేశించింది.




# హాట్ హాట్‌గా ఆషికా

ఆషికా రంగనాథ్ కన్నడ సినిమాల్లో నటిస్తూ పాపులర్ అయ్యింది. ఆతర్వాత తెలుగు, తమిళ చిత్రాలలో కూడా కనిపించింది. ఆషికా ఫ్రీస్టైల్, బెల్లీ డ్యాన్స్, వెస్ట్రన్ డ్యాన్స్‌లో శిక్షణ పొందింది. 2014లో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో రన్నర్-అప్‌గా నిలిచింది. 2023లో నందమూరి కల్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగార్జునతో నా సామిరంగలో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన విశ్వంభర మూవీలో నటిస్తుంది.. ఈ మూవీ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. మేలో సినిమా రిలీజ్ అవుతుంది. సోషల్ మీడియాలో మోడ్రన్ లుక్ లో కనిపిస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటుంది.. తాజాగా అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు ట్రెండ్ అవుతున్నాయి.. ఆ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. ఆ ఫోటోల పై ఓ లుక్ వేసుకోండి..

# సముద్రఖని కాంత ఫస్ట్ లుక్

మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ తో చేస్తున్న స్ట్రయిట్ తెలుగు సినిమా కాంతా. లక్కీ భాస్కర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా నుండి ఇప్పటికే రిలీజ్ అయిన దుల్కర్ సల్మాన్ మరియు భాగ్యశ్రీ బోర్సేల ఫస్ట్ లుక్ పోస్టర్లకు విశేష స్పందన రాగా మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రం నుండి మరొక ముఖ్యమైన పాత్రను పరిచయం చేశారు. తమిళ్ తో పాటు తెలుగులోను నటుడుగా అలాగే దర్శకుడిగా ప్రత్యక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సముద్రఖని. కాంతా సినిమాలో సముద్రఖని ఓ పవర్ఫుల్ కనిపించబోతున్నాడు. నేడు ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని, చిత్ర బృందం ఈరోజు అతని ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. అద్భుతమైన మోనోక్రోమ్ ప్యాలెట్‌లో ప్రదర్శించబడిన ఈ పోస్టర్‌లో సముద్రఖని భయంకరమైన అవతార్‌లో దర్శనమిచ్చాడు. కళ్ళజోడు ధరించి, గళ్ళ చొక్కా వేసుకుని ఇంటెన్సివ్ లుక్ లో ఉన్నాడు సముద్రఖని. చూస్తుంటే కాంతా లో సముద్ర పాత్ర కథనంలో కీలకమైన పాత్రను పోషిస్తుందని సూచిస్తుంది. 1950ల మద్రాసులో జరిగిన ఒక ఉత్కంఠభరితమైన నాటకీయ థ్రిల్లర్ గా తెరపైకెక్కుతున్న కాంత ఖచ్చితంగా ప్రేక్షకులను ఆ యుగం యొక్క ఆత్మలోకి తీసుకెళుతుంది. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తయి, పోస్ట్‌ప్రొడక్షన్ చివరి దశలో ఉన్న ఈ సినిమాను టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్‌లో ఒకటైన సురేష్ ప్రొడక్షన్స్, దుల్కర్ సొంత ప్రొడక్షన్ వేఫారెర్ బ్యానర్స్ పై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ్, మలయాళం, హిందీ భాషలలో తీసుకురానున్నారు.

